ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 47 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 30 మే 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



సుప్రీంకోర్టుకు ముగ్గురు

## కొత్త జడ్జీలు

**కొలీజియం సిఫార్సులకు కేంద్రం ఆమోదం**
**సుప్రీం కోర్టు కొలీజియం చేసిన సిఫార్సులకు గురువారం కేంద్రం అంగీకారం**

**న్యూఢిల్లీ, మే 29 (ప్రభాత ఉదయం):**

సుప్రీంకోర్టులో ముగ్గురు కొత్త న్యాయ మూర్తుల నియామకానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ..మిగతా 2లో



# దేశ భద్రత విషయంలో
# రాజకీయాలకు తావులేదు

- పాక్‌తో యుద్ధం అర్ధంతరంగా ఎందుకు ఆపారు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తడికిఎందుకు తలొగ్గారు
- యుద్ధం ఆపితు అఖిలపక్షానికి ఎందుకు చెప్పలేదు
- గుండెధ్కైర్యం ఉన్నవారే యుద్ధాన్ని గెలిపిస్తారు
- ఇందిరాగాంధీ పాక్‌పై అలాగే గెలిచారు
- జైహింద్ ర్యాలీలో సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు

**మేడ్చల్, హైదరాబాద్, మే 29 (ప్రభాత ఉదయం):** పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్రానికి సహకరించామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యుద్ధం అంటే ధ్కైర్యం, వెన్నెముక, యుద్ధతంత్రం ఉండాలని చెప్పుకొచ్చారు. నాలుగు రోజుల యుద్ధం తర్వాత అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారని ప్రశ్నించారు. యుద్ధం చేయాలను కున్నప్పుడు అఖిలపక్షాన్ని పిలిచారని.. యుద్ధం ఆపేసినప్పుడు అఖిలపక్షాన్ని ఎందుకు పిలవలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గుండెల్లో ధ్కైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తారని తెలిపారు. ఉగ్రవాదులను తుదముట్టించేవరకు సైన్యానికి అండగా ఉంటామని తెలిపారు. ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలో గురువారం జై హింద్ యాత్ర నిర్వహించారు. బాచుపల్లి వీఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి జైహింద్ యాత్ర కొనసాగింది. జై హింద్ యాత్ర అనంతరం నిజాంపేట కొలన్ గోపాల్‌రెడ్డి కన్వెన్షన్‌లో ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ.. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధంతరంగా ఆపేశారా అని నిలదీశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వీరీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపానని ప్రకటించారని గుర్తుచేశారు. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధాంతరంగా ఆపేశారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌కు గుణపాఠం ..మిగతా 2లో



కాంట్రాక్టులపై సంతకాలు చేస్తారు గానీ..

## ఆయుధ డెలివరీలు మాత్రం పూర్తి చేయరు

**వాయుసేనాధిపతి తీవ్ర అసంతృప్తి**

**న్యూఢిల్లీ, మే 29 (ప్రభాత ఉదయం):**

రక్షణ రంగంలోని ప్రధాన కాంట్రాక్టులపై సంతకాలు జరుగుతాయి కానీ.. డెలివరీలు మాత్రం మొదలుకావని వాయుసేన అధిపతి ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఐఐ వార్షిక సమావేశంలో ఆయన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలోనే ఈ వ్యాఖ్యలు చేశారు.

"చాలా సార్లు కాంట్రాక్టులపై సంతకాలు జరగుతాయి.. కానీ, ..మిగతా 2లో

# ముదిరిన కుటుంబ రాజకీయాలు



కల్వకుంట్ల కుటుంబంలో రాజకీయ తుఫాన్
బిఆర్ఎస్‌ను బిజెపిలో విలీనం చేసే కుట్రలు
తనపై లేనిపోని కథనాలు..పెయిడ్ ఆర్టికల్స్
కొందరు నేతలు పనిగట్టుకుని విమర్శలు
కెసిఆర్ మాత్రమే మా నాయకుడు
మరొకరి నాయకత్వాన్ని అంగీకరించం
నా జోలికి వస్తే...నేనసలే మంచిదాన్ని కాదు
కెటిఆర్ లక్ష్యంగా
నిప్పలు చెరిగిన సోదరి కవిత

**హైదరాబాద్, మే 29 (ప్రభాత ఉదయం):** కెసిఆర్ కుటుంబ రాజకీయం ముదరి పాకాన పడింది. రాజీకయ తుఫాన్ చెలరేగింది. తీవ్ర వాయుగుండంగా మారింది. తీరం ఎక్కడ ఎలా దాటుతుందో కానీ..అలజడి సృష్టిస్తోంది.గాలిబుడగలా ఉన్న ఐక్యత పేలింది. కెసిఆర్ నాయకత్వాన్ని కెటిఆర్ హైజాక్ చేసి గుప్పిట్లో పెట్టుకున్న తీరుపై సోదరి కవిత బాంబు పేల్చారు. కెసిఆర్ నాయకత్వం తప్ప ఎవరి నాయకత్వాన్ని అంగీకరించేది లేదని సోదరుడు కెటిఆర్‌కు పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీని ఇష్టారీతిన నడుపుతూ...బిజెపికి గొడుగు కిందకు చేరుస్తు న్నారంటూ మండిపడ్డారు. వందిమాగధులతో విమర్శలు చేయిస్త ఊరుకునేది లేదని ఘాటు హెచ్చరికలు చేశారు. తనను సవాల్చేయాలనకుంటే ఉఫ్‌న ఊదేస్తానని హెచ్చరించారు. ట్విట్టర్ రాజకీయాలను సహించేది లేదని తేల్చారు. మొత్తంగా అన్న కెటిఆర్‌పై కవిత యుద్ధం ప్రకటించారు. పట్టుతప్పుతున్న పార్టీని కాపాడుకోవడమే తన లక్ష్యమని చెప్పకనే చెప్పారు. ఈ మేరకు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం కవిత మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తనకు నీతులు చెబుతోన్న బీఆర్ఎస్ పార్టీ నేతలు.. తెలంగాణ ప్రయోజనాలపై దృష్టి పెట్టాలంటూ సూచించారు. కేసీఆర్ నీడలో పని చేస్తోన్న వారు.. తనపై ప్రతాపం చూపిస్తున్నారంటూ మండిపడ్డారు.బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతోందని ఆమె తెలిపారు. తాను జైలులో ఉ న్నప్పుడే కుట్ర మొదలైందన్నారు. ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడిస్తారా అని పరోక్షంగా కెటిఆర్ మండిపడ్డారు. జైలుకు వెళ్లేటప్పుడే పార్టీకి రాజీనామా చేస్తానన్నానని తెలిపానని అన్నారు. పార్టీ సోషల్ మీడియాలో తనను టార్గెట్ చేశారని, తన లేఖ లీక్ చేసిందెవరో చెప్పాల్సిందేనని మండిపడ్డారు. లీకు వీరులను పట్టుకోమంటే, గ్రీకువీరులు దండెత్తారని మండిపడ్డారు.

## 2న అసైన్డ్ భూములకు పట్టాల పంపిణీ

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**



**ఖమ్మం, మే 29 (ప్రభాత ఉదయం):**జూన్2 న భూమి లేని నిరుపేద రైతులు ఎవరైతే అసైన్డ్ భూములను సేద్యం చేస్తున్నారో వారికి పట్టాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అధికారులతో జరిగిన సమావేశంలో పొంగులేటి కీలక సూచనలు చేశారు. ధరణిలో ఏర్పడ్డ ఇబ్బందులు మళ్ళీ రిపీట్ కావద్దని, ఎట్టి పరిస్థితుల్లో పొరపాట్లు- జరగొద్దని తెలిపారు. చిన్న చిన్న భూముల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు సరదాల కోసం ఉద్యోగాలు చేయొద్దని స్పష్టం చేశారు.



పీవోకే ప్రజలు

## మనవాళ్లే

**త్వరలోనే భారత్‌లో కలిసిపోయే రోజు వస్తుంది: రాజ్‌నాథ్ సింగ్**
**పీవోకే ప్రజలు భారతీయ కుటుంబంలో భాగమని తెలిపిన రాజ్‌నాథ్**

**న్యూఢిల్లీ, మే 29 (ప్రభాత ఉదయం):**


పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ప్రజలు భారతీయ కుటుంబంలో భాగమని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. పీవోకే ప్రజలు తిరిగి భారత ప్రధాన స్రవంతిలో కలిసిపోయే రోజు దగ్గర్లోనే ఉందని వ్యాఖ్యానించారు. భారత్‌తో లోతైన బంధాన్ని పీవోకే ..మిగతా 2లో

మా సైన్యం మేల్కొనేలోపే

## భారత్ దాడి చేసింది

**పాకిస్థాన్‌లో కీలక సైనిక స్థావరాలపై దాడులు**
**అంగీకరింఆ దేశ ప్రధాని షెహబాజ్**

**న్యూఢిల్లీ, మే 29 (ప్రభాత ఉదయం):**



ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్థాన్, పీవోకేలో దాడులు చేసిన భారత సైన్యం.. అనేక ఉగ్ర, సైనిక ..మిగతా 2లో



ఆపరేషన్ సిందూర్

## ముగియలేదు

**పాక్ గడ్డపైకి వెళ్లి మూడుసార్లు దాడి చేశాం**
**ప్రధాని మోదీ**
**టీఎంసీ, బంగాల్ సీఎం మమతా బెనర్జీపై మోదీ విమర్శలు**
**ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదన్న ప్రధాని**

**న్యూఢిల్లీ, మే 29 (ప్రభాత ఉదయం):**

'ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగియలేదని ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారికి భారత్ తగిన శాస్తి చేసిందని హెచ్చరించారు. పాక్‌పై ఇప్పటికే మూడుసార్లు వారి సొంతగడ్డపైనే దాడులు చేశామని గుర్తు చేశారు. బంగాల్‌లోని అలీపుర్దువార్‌లో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రాజెక్టును ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు."ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దారుణమైన ..మిగతా 2లో

## దేశ భద్రత విషయంలో
# రాజకీయాలకు తావులేదు

మొదటి పేజీ తరువాయి...

చెప్పడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని కోరారు. పీవోకేను స్వాధీనం చేసుకోవాలని మోదీతో తాము చెప్పామని అన్నారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్‌ను ఓడిరచామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. భారత్ వైపు ఎవరు కన్నెత్తి చూసినా కనుగుడ్లు పీకేస్తామని.. చైనాకు

ఇందిరాగాంధీ వార్నింగ్ ఇచ్చారు. గతంలో యుద్ధం ఆపాలని ఇందిరాగాంధీని అప్పటి అమెరికా అధ్యక్షుడు బెదిరించారు. ఇందిరాగాంధీ అమెరికా బెదిరింపులకు లొంగలేదు. నాటి ఇందిర యుద్ధతంత్రాన్ని ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. ఇందిరాగాంధీని ప్రధాని మోదీ స్ఫూర్తిగా తీసుకోవాలి. 1967 చైనా, 1971లో పాకిస్థాన్‌ని ఓడిరచినందుకా కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. మోదీకి వీరతిలకం దిద్ది పాకిస్థాన్‌పై యుద్ధం చేయాలని చెబితే.. ఎందుకు వెనుకడుగు వేశారో బీజేపీ నేతలే చెప్పాలి. ట్రంప్ బెదిరించగానే మోదీ ఎందుకు తలొగ్గారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. వీరి సొంత వ్యవహారం కాదు. భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు- పెడతారా. యుద్ధం అంటే ఉపన్యాసాలు చెప్పడం కాదు. దేశ ప్రజలకు ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి. భారతదేశ భద్రత విషయంలో అందరం ఏకమవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిర్ణయాలకు అండగా నిలిచామని ఉద్ఘాటించారు. దేశంపై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పేట్రేగిపోతున్నారని ధ్వజమెత్తారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ విరీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్



చైర్మన్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కుట్ర చేసి కొడంగల్‌లో తనను ఓడిస్తే.. 14 రోజుల్లోనే మల్కాజ్‌గిరిలో ఎంపీగా గెలిపించారని ఉద్ఘాటించారు. అనంతరం తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపికయ్యానని.. ఇప్పుడు తెలంగాణ సీఎంగా ప్రజల ముందుకువచ్చానని గుర్తుచేసుకున్నారు. మేం నిర్వహించిన ర్యాలీ ఎన్నికలు, ఓట్ల కోసం కాదు..సైనికుల ఆత్మ స్థయిర్యం, ఆత్మగౌరవం నిలబెట్టడానికి. కాలం చెల్లిన రూపాయి ప్రధాని మోదీ. దేశానికి రాహుల్‌గాంధీ నాయకత్వం అవసరం. బలూచిస్థాన్‌ను విడగొట్టి మరో దేశంగా చేయమన్నాం. ఇది చేతకాదు కానీ.. కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. యుద్ధంలో ఎన్ని రఫెల్ విమానాలు నేలకూలాయో లెక్క చెప్పండి. పాక్‌ను ఓడిరచాలంటే ఇందిరాగాంధీ మార్గంలో..నడవాలని ప్రధాని మోదీకి సూచించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## మా సైన్యం మేల్కొనేలోపే
# భారత్ దాడి చేసింది

మొదటి పేజీ తరువాయి...

స్థావరాలను ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ఈ దాడులు జరిగిన విషయాన్ని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అంగీకరించారు. పాక్ సైన్యం మేల్కొనేలోపే కీలక సైనిక స్థావరాలే లక్ష్యంగా బ్రహ్మోస్ క్షిపణులతో భారత్ మెరుపు దాడులు చేసిందన్నారు. వాస్తవానికి మే 10వ తేదీ తెల్లవారుజామున భారత్‌పై దాడులు చేసేందుకు తమ సైన్యం సిద్ధమైందని, అంతలోపే భారత క్షిపణులు తమ స్థావరాలపై విరుచుకుపడ్డాయన్నారు.

## కాంట్రాక్టులపై సంతకాలు చేస్తారు గానీ..
# ఆయుధ డెలివరీలు మాత్రం పూర్తి చేయరు

మొదటి పేజీ తరువాయి...

సిస్టమ్స్ (ఆయుధాలు) మాత్రం ఎప్పటికీ అందవు. టైమ్‌లైన్ ప్రధాన సమస్య. సకాలంలో పూర్తయిన ఒక్క ప్రాజెక్టు కూడా నాకు గుర్తుకురావడంలేదు. మనం చేయలేని పనికి ఎందుకు వాగ్దానాలు చేయడం తేజస్ ఎంకే1 చాలా ఆలస్యమైంది. ఇక తేజస్ ఎంకే2 ప్రొటోటైప్ కూడా అందుబాటులోకి రాలేదు. ఇక ఆమ్కా ఫైటర్‌కు సంబంధించి ఇప్పటి వరకు నమూనా విమానం కూడా రాలేదు.

మన దళాలు.. పరిశ్రమ మధ్య విశ్వాసం పెరగాల్సిన అవసరం ఉంది. పారదర్శకత చాలా అవసరం. మనం ఒక్కసారి దేనికైనా కట్టుబడితే.. దానిని అందించి తీరాల్సిందే. మేకిన్ ఇండియా కోసం వాయుసేన శక్తివంచన లేకుండా కృషి చేస్తోంది.

మనం ఈ రోజు సంసిద్ధంగా ఉంటేనే.. భవిష్యత్తుకు సన్నద్ధం కాగలము. రానున్న పదేళ్లలో.. మన పరిశ్రమలు ఉత్పత్తిని గణనీయంగా పెంచగలవు. కానీ, ప్రస్తుతానికి మనం త్వరగా చర్యలు తీసుకోవడం అవసరం. దళాలను శక్తిమంతం చేసుకొంటేనే యుద్ధాలు గెలుస్తాం” అని పేర్కొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ ముగియలేదు

మొదటి పేజీ తరువాయి...

ఉగ్రవాద దాడి యావత్ దేశాన్ని కుదిపేసింది. బంగాల్ అంతటా వ్యక్తమైన బాధ, ఆగ్రహాన్ని నేను అర్థం చేసుకోగలిగాను. మీ ఆగ్రహాన్ని నేను గ్రహించగలిగాను. ఉగ్రవాదులు మా సోదరీమణుల నుదుటి నుంచి సిందూరాన్ని తుడిచివేయడానికి ధైర్యం చేశారు. కానీ మన సైనికులు ఆ సిందూర్ శక్తిని వారికి చాటి చెప్పారు. ఈ బంగాల్ భూమి నుంచి 140 కోట్ల మంది భారతీయుల తరపున 'ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగియలేదని ప్రకటిస్తున్నాను. పాక్ సీమాంతర ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నాశనం చేశాం. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ప్రపంచానికి చేసింది ఏమీ లేదు. ఉగ్రవాదం, సామూహిక హత్యలు పాక్ ఆర్మీ రాటుదేలింది. బహిరంగ యుద్ధం జరిగినప్పుడల్లా పాక్ ఓటమిని ఎదుర్కొంటోంది. పాక్ ఉగ్రవాదం, హింసకు నిలయంగా ఉంది. ఉగ్రవాద చర్యలను భారత్ ఎప్పటికీ సహించదు.”

౦ నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

**బంగాల్‌లో దయలేని సర్కార్ : మోదీ**

అలాగే బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై మోదీ తీవ్ర విమర్శలను ప్రధాని మోదీ గుప్పించారు. ముర్షిదాబాద్, మాల్దాలో జరిగిన హింసను టీఎంసీ సర్కార్ క్రూరత్వం, ఉదాసీనతకు చిహ్నంగా అభివర్ణించారు. తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని ఆరోపించారు.

బంగాల్‌లో నిర్మమత (దయలేని) ప్రభుత్వం ఉందని ప్రధాని మోదీ ఆరోపించారు. సీఎం మమత పేరును పరోక్షంగా ఉద్దేశిస్తూ 'నిర్మమత' సర్కార్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో టీఎంసీ శాంతిభద్రతలను కాపాడడంలో విఫలమైందని ఆరోపించారు. అలాగే ప్రజల కష్టాలను విస్మరించిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తును కాపాడటానికి అందరూ సమష్టిగా పనిచేయాలని కోరారు. “ప్రస్తుతం బంగాల్ వరుస సంక్షోభాలతో సతమతమవుతోంది. ముర్షిదాబాద్, మాల్దాలో జరిగిన హింసాత్మక సంఘటనలు టీఎంసీ ప్రభుత్వం ప్రజల బాధల పట్ల చూపే క్రూరత్వానికి, ఉదాహరణ. ఇక్కడి ప్రజలు ఇప్పుడు కోర్టు మీద మాత్రమే ఆధారపడుతున్నారు. అందుకే బంగాల్ మొత్తం 'మాకు క్రూరమైన ప్రభుత్వం వద్దు!' అని కోరుకుంటోంది” అని ప్రధాని మోదీ అన్నారు.

# పీవోకే ప్రజలు మనవాళ్లే

మొదటి పేజీ తరువాయి...

ప్రజలు అనుభూతి చెందుతున్నారన్న రాజ్‌నాథ్, వారిని తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు. త్వరలో భారత్‌లో కలిసిపోయి గర్వంగా తాము భారతీయులమని చెప్పుకుంటారని వివరించారు. దిల్లీలో సీఐఐ బిజినెస్ సమ్మిట్‌లో పాల్గొన్న రాజ్‌నాథ్ పాకిస్థాన్‌తో భారత్ వ్యవహరించే తీరు మారిందని తెలిపారు. పెంచి పోషించిన ఉగ్రవాదం వల్ల పాకిస్థాన్ ఇప్పుడు భారీ మూల్యం ఎదుర్కొంటోందన్నారు.

'ఉగ్రవాదాన్ని పోషించడం ఖర్చుతో కూడుకున్నది కాదు. అయితే దానికి ఎంత మూల్యం చెల్లించాల్సి వస్తుందో కూడా ఈరోజు పాకిస్థాన్‌కు తెలిసివచ్చింది. ఉగ్రవాదంపై వ్యూహాన్ని, ప్రతిస్పందించే విధానాన్ని భారత్ పునఃరూపకల్పన చేశాం. పాకిస్తాన్‌తో మన సంబంధాలు, చర్చల పరిధిపై కొత్త అంచనాలు వేసుకున్నాము. ఇప్పుడు చర్చలంటూ ఉంటే అది ఉగ్రవాదం, పాక్ ఆక్రమిత కశ్మీర్ అంశాలపైనే. పీవోకేలోని ప్రజలు మావారే, మా కుటుంబంలోని భాగమే అని నేను నమ్ముతున్నాను. ప్రధాని మోదీ చెబుతున్న “ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్” సంకల్పానికి కట్టుబడి ఉన్నాము. భౌగోళిక, రాజకీయ కారణాలతో మన నుంచి విడిపోయిన మన సోదరులు కూడా ఏదో ఒక రోజు వారి ఆత్మ చెప్పే మాటలు విని భారతదేశ ప్రధాన స్రవంతిలోకి తిరిగి వస్తారని మాకు పూర్తి నమ్మకం ఉంది.' అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. స్వదేశీ ఆయుధ రక్షణ సామర్థ్యం భారీగా పెరిగిందని రక్షణమంత్రి తెలిపారు.



# సీఎంఆర్‌ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు ఒక్క వరం: ఎమ్మెల్యే నాగరాజు

### పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రథమ లక్ష్యం

వరంగల్ మే 29, (ప్రభాత ఉదయం బ్యూరో) సీఎంఆర్‌ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు ఒక్క వరంగా మారిందని వర్ధన్నపేట నియోజకవర్గఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గురువారం హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు హాసన్పర్తి ప్రాంతానికి చెందిన జీర సదానందం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వచ్చిన 1,36,000 చెక్కును లబ్ధిదారునికి అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి బిల్లులను సకాలంలో చెల్లిస్తున్నట్టుగా ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, జిల్లా కాంగ్రెస్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# సివిల్ సప్లై గోదాముల్లో అవకతవకలు

### 2023 సంవత్సర 1700 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం నిల్వ ఉంచినట్లు గుర్తించిన అధికారులు

గద్వాల జిల్లా ప్రతినిధి, మే29(ప్రభాత ఉదయం)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సివిల్ సప్లై గోదాముల్లో అవకతవకలు జరిగాయని ఫిర్యాదులు అందడంతో స్టేట్ సివిల్ సప్లై విజిలెన్స్ వింగ్ అధికారులు గురువారం గద్వాలలోని మండల్ లెవెల్ స్టాకిస్ట్ (ఎంఎల్ఎస్ స్టేజ్ -2) పాయింట్ ను అకస్మికంగా తనిఖీలు నిర్వహించగా అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. జిల్లా కేంద్రమైన గద్వాల పట్టణంలోని ఎంఎల్ఎస్ పాయింట్‌లో రికార్డుల్లో ఉన్న లెక్కలకు, నిల్వ ఉన్న స్టాక్ కు భారీ తేడా ఉన్నట్లు గుర్తించారు. గతంలో ఇక్కడ అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు రావడంతో తనిఖీలు నిర్వహించినట్టు విజిలెన్స్ అధికారులు తెలిపారు. తనికీలు చేసిన గోదాంలో నిల్వ ఉన్నదానికంటే దాదాపు 100 సంచుల రేషన్ బియ్యం ఎక్కువ ఉన్నాయని అధికారులు తెలిపారు. అలాగే 2023 సంవత్సరానికి సంబంధించిన 1,700 క్వింటాళ్ల బియ్యం నిల్వ ఉన్నట్లు గుర్తించినట్లు , విజిలెన్స్ అధికారులు తెలిపారు. త్వరలో మరిన్ని గోదాములపై తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు ఈ తనిఖీల్లో సివిల్ సప్లై విజిలెన్స్ డీఎస్పీ వెంకటేశం, సిఐ పండరి ,ఎస్సైలు వెంకటేశ్వర్లు,సాంబశివరావులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టుకు ముగ్గురు కొత్త జడ్జీలు

మొదటి పేజీ తరువాయి...

మేరకు సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సులకు గురువారం కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘావల్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ అంజారియా, గుహవటి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ విజయ్ బిష్ణోయ్, ముంబై హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏఎస్ చందూర్కర్‌ను కొలీజియం సిఫార్స్ చేసింది. వీటిని సీజేఐతో చర్చించిన అనంతరం రాష్ట్రపతి ఆమోదించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు.

జస్టిస్ ఎన్వీ అంజారియా : గుజరాత్ హైకోర్టులో 1988లో తన కెరీర్ ప్రారంభించారు జస్టిస్ ఎన్వీ అంజారియా. ఆ తర్వాత 2011 నవంబర్ 21న అడిషనల్ జడ్జీగా, 2013 సెప్టెంబర్ 6న శాశ్వత జడ్జీగా నియమితులయ్యారు. అనంతరం 2024 ఫిబ్రవరి 25న కర్ణాటక హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ప్రమాణం చేశారు.

జస్టిస్ విజయ్ బిష్ణోయ్ : రాజస్థాన్ హైకోర్టులో 1989 జూలై 8న న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు జస్టిస్ విజయ్ బిష్ణోయ్. అనంతరం 2013 జనవరి 8న రాజస్థాన్ హైకోర్టు అడిషినల్ జడ్జీగా, 2015 జనవరి 7న శాశ్వత జడ్జీగా నియమితులయ్యారు. ఆ తర్వాత 2024 ఫిబ్రవరి 5న గుహవటి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం చేశారు.

జస్టిస్ ఏఎస్ చందూర్కర్ : ముంబయిలో 1988 జూలైలో తన న్యాయవాద వృత్తిని ప్రారంభించారు జస్టిస్ ఏఎస్ చందూర్కర్. ఆ తర్వాత 1992లో నాగ్‌పూర్‌లో ప్రాక్టీస్ చేశారు. అనంతరం 2013 జూన్ 21న బొంబాయి హైకోర్టులో అడిషనల్ జడ్జిగా నియమితులయ్యారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని కొలీజియం తొలిసారి మే 26న సమావేశమైంది.



## బాలాపూర్ సెక్షన్ ఆఫీస్
# తనిఖీ చేసిన ఈడీ

రాజేంద్రనగర్,మే29(ప్రభాత ఉదయం) జలమండలి ఓఅండ్ఎం డివిజన్-8 బాలాపూర్ సెక్షన్ ఆఫీస్,అలియాబాద్ రిజర్వాయర్ ను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ తనిఖీల చేశారు.రికార్డులను పరిశీలించిన ఈడి వాటర్ సప్లై,సీవరేజ్ పనులు,రెవెన్యూ బిల్లింగ్,కలెక్షన్,ఎంసీసీ ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై ఆరా తీశారు.కలుషితనీటి ఫిర్యాదుల పరిష్కారం,క్లోరిన్ శాతం తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.ఈ కార్యక్రమంలో సిజీఎం వినోద్ భార్గవ,జిఎంతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు ప్రక్రియ రైతులకు పారదర్శకంగా ఉండాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, మే29(ప్రభాత ఉదయం)ధాన్యం కొనుగోలు ప్రక్రియ రైతులకు పారదర్శకంగా, సమయానుకూల చెల్లింపులతో జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులను ఆదేశించారు. గురువారం కేటి దొడ్డి మండలంలోని కొండాపురం గ్రామం లోని ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వహించబడుతున్న ప్రక్రియలను సమగ్రంగా పరిశీలించారు. అధికారులు, సిబ్బందితో కలిసి అదనపు కలెక్టర్ ధాన్యం నాణ్యత, కొనుగోలు ధరలు, త్రాసు పనితీరు, గోడౌన్ సదుపాయాలు, రైతులకు జారీ చేసే కొనుగోలు రసీదులు, రైతుల నుంచి ధాన్యం తీసుకునే విధానం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పారదర్శకంగా, వ్యవస్థబద్ధంగా ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు సమయానికి చెల్లింపులు జరిగేలా పకడ్బందీ పద్ధతిలో కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలన్నారు. అవసరమైతే తక్షణ చర్యలు తీసుకుని లోపాలను సరిచేయాలని సూచించారు.



# మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

### డాక్టర్.ఎస్. విజయ భాస్కర్

గద్వాల జిల్లా ప్రతినిధి, మే29(ప్రభాత ఉదయం)మారుతున్న కాలానుగుణంగా ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (ఎస్సీఈఆర్టీ) రాష్ట్ర పరిశీలకులు మహబూబ్ నగర్ జిల్లా అబ్జర్వర్ డాక్టర్.ఎస్. విజయ భాస్కర్ అన్నారు. గురువారం గద్వాల జిల్లా లోని వివిధ మండలాలకు చెందిన తెలుగు పండితులు, స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) ఉపాధ్యాయులకు ఆలంపూర్ లోని విశ్వశాంతి ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన వేసవి సెలవుల్లో శిక్షణ శిబిరాలలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటలైజేషన్, సాంకేతికత, ఐసిటి,ఫ్యానల్ బోర్డులను ఉపయోగించి ఆధునిక పద్ధతుల్లో ఆకట్టుకునే విధంగా, ఆకర్షణీ యంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధించాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. గద్వాల రిసోర్స్ పర్సన్ లకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రులకు, విద్యార్థులకు మన బోధన ద్వారానే నమ్మకం కలిగించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యను అందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని దానిని ఉపాధ్యాయులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ఉపాధ్యాయులు ఛాలెంజ్ గా తీసుకోవాలని విజయ భాస్కర్ సూచించారు. మానవపాడు ఎం.ఈ.ఓ.కోర్స్ డైరెక్టర్ శివ ప్రసాద్ రాష్ట్ర రిసోర్స్ పర్సన్ డాక్టర్.ఎస్.విజయ భాస్కర్ కు శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా రిసోర్స్ పర్సన్ లు మహేందర్, అహ్మద్ హుస్సేన్, భాను ప్రకాష్, జహీర్ అహ్మద్, ఆలంపూర్,మనఫాడ్, రాజాలు,ఉండవల్లి,వడపల్లి తదితర మండలాలకు చెందిన ఉపాధ్యాయులు శిక్షణ శిబిరాలలో అనుభవాలను, అనుభూతులను, ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలియజేశారు. ఉపాధ్యాయులు శిక్షణ గురించి, తెలుగు బోధన లో ఎదురవుతున్న సవాళ్లను రాష్ట్ర రిసోర్స్ పర్సన్ డాక్టర్.ఎస్.విజయ భాస్కర్ ను అడిగి తెలుసుకున్నారు.

# బాబుల్ రెడ్డి నగర్ బస్తీని పట్టించుకోరా?



బాబుల్ రెడ్డి నగర్‌లో కంచె లేని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను చూపుతున్న బీఆర్ఎస్ నాయకులు



రోడ్లు తవ్వారు... వదిలేశారు అని చూపుతున్న మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేశ్

బుద్వేల్, మే 29(ప్రభాత ఉదయం): మైలార్దేవుపల్లి డివిజన్ బాబుల్ రెడ్డినగర్ బస్తీలో గురువారం మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్, బీఆర్ఎస్ యువత అధ్యక్షుడు అక్కెం రాఘవేందర్ యాదవ్, నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా లు పర్యటించారు. ఈ సందర్భంగా వారు ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కం చె లేని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల తో ప్రతి రోజు భయం భయంగా గడుపుతున్నామని స్థానికులు వారి దృష్టికి తీసుకువచ్చారు. రోడ్లపై నోరు తెరిచిన మ్యాన్హోల్ లతో ఇబ్బందిగా మారిందన్నారు. రోడ్లు తవ్వి వదిలేయడంతో రోడ్లపై పెద్ద పెద్ద సిమెంటు దిమ్మెలు రాకపోకలకు ఇబ్బందిగా మారాయని గుర్తు చేశారు. విద్యుత్ స్తంబాలు పడిపోయే విదంగా తయారైనాయన్నారు. ఇంటికి అనుకుని ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను వేరే చోటికి మార్చాలని కోరారు. స్థానిక ప్రజా ప్రతినిధులు బాబుల్ రెడ్డినగర్ బస్తీలో పర్యటించి అధికారులకు పనులు చేయాలని సూచించిన అధికారులు చేయడం లేదన్నారు. ఈ విషయమై ఆధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడ్లకాడి సూర్యం, మైసిరెడ్డి, చిరంజీవి, జి.రాజు, హనుమంతు, కార్తీక్, వెంకటరమణ, ఉప్పల్ శ్రీను, అశోక్ కుమార్, భూదేవి, సరితా, మహేశ్, అరుణరెడ్డి, కిషోర్, సందీప్, సునీల్, రమేశ్, రాజ్ కుమార్, రవి, తిమ్మిగిర్ని రాజు, రవీందర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.



మూతల్లేని మ్యాన్ హెూల్ లను చూపుతున్న నాయకులు



బండి ప్రతాప్ రెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న దుంబాల ఉమా రెడ్డి, దుంబాల ఝాన్సీ రెడ్డి లు

## బీజేపీ నేత బండి ప్రతాప్ రెడ్డికి ఘన నివాళులు

బుద్వేల్, మే 29(ప్రభాత ఉదయం) : బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, రాజేంద్రనగర్ సర్కిల్ లో బీజేపీ వ్యవస్థాపకులు, ప్రేమావతిపేట్ వాస్తవ్యులు దివంగత బండి ప్రతాన్రెడ్డి 4వ వర్ధంతి కార్యక్రమాలు శుక్రవారం ఆయన నివాసమైన ప్రేమావతిపేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గర్తు చేసుకున్నారు. ప్రేమావతిపేట్ నుంచి బీజేపీ నాయకునిగా, ఆర్ఎస్ఎస్ కార్యనిర్వాహక్ గా, దేశ భక్తుడుగా బండి ప్రతాప్ రెడ్డి పేరు తెచ్చుకున్నారన్నారు. బండి ప్రతాప్ రెడ్డి 1987లో ఏర్పడ్డ రాజేంద్రనగర్ మునిసిపాలిటీకి మొదటి సారి కౌన్సిలర్ గా గెలిచారన్నారు. నాలుగు సంవత్సరాల క్రితం వచ్చిన కరోనా సమయంలో ఆయన భార్య ప్రమీలతో పాటు బండి ప్రతాప్ రెడ్డి లు మరణించారన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలుగలాని భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన కూతురు దుంబాల ఝాన్సీరెడ్డి, అల్లుడు చుంబాల ఉమారెడ్డి, డి.వీరమ్మ, బి. ముకుంద్ రెడ్డి, అరవింద్ రెడ్డి, ఆదిత్యరెడ్డి, మజ్జిగ విజయ్ కుమార్. రాములు తదితరులు పాల్గొన్నారు.



### మిర్యాలగూడలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని

# రైతులు సద్వినియోగం చేసుకోవాలి




రాజేంద్రనగర్‌లోని ఐఐఎంఆర్‌లో శాస్త్రవేత్తలు



అప్పాదీ పూర్ లో రైతులతో మాట్లాడుతున్న నార్మ్ శాస్త్రవేత్తలు

బుద్వేల్, మే 29(ప్రభాత ఉదయం): రైతుల వద్దకు వెళ్లి వారికి వ్యవసాయ సూచనలు. సలహాలు ఇవ్వడానికి కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గురువారం నుంచి జూన్ 12 వరకు చేపట్టనున్న వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం ఎంతో ఉ పయోగపడుతుందని నేషనల్ అకాడమి ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ సి ఆగర్వాల్, అటారి కి చెందిన డాక్టర్ షేక్ మీరా లు తెలిపారు. నార్మ్ నుంచి ఆరు బృందాలుగా వివిధ జిల్లాల రైతులకు వ్యవసాయ పరిజ్ఞానాన్ని అం దజేయడానికి వెళ్లిన శాస్త్రవేత్తలకు వారు దిశానిర్దేశం చేశారు. వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం అన్నారు. 64 కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా 15 రోజుల పాటు 216 మంది వ్యవసాయ నిపుణులు రైతులకు కావాల్సిన అన్ని సూచనలు సలహాలు అం దజేస్తారన్నారు.

**ఐఐఎంఆర్ ఆధ్వర్యంలో....**

రాజేంద్రనగర్ లోని జాతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ (ఐఐఎంఆర్) డైరెక్టర్ డాక్టర్ సి.తారా సత్యవతి ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో 20 మంది ఐఐఎంఆర్ శాస్త్రవేత్తలు ఐదు కేవీకే ల పరిధిలో రైతులకు చిరుధాన్యాల పంటలు, వాటి వలన కలిగే లాభాలు, తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి వివరిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బి.గంగయ్య నోడల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తారని తెలిపారు. గురువారం ఐఐఎంఆర్ శాస్త్రవేత్తలు గ్రామాలలోని రైతులకు అవగాహన కల్పించడానికి వెళ్లినట్లు తెలిపారు.



## ఎస్టీపీలను ప్రారంభానికి సిద్ధం చేయండి

**అధికారులను ఆదేశించిన ఎండీ అశోక్ రెడ్డి**

**ఈడీతో కలిసి ఎస్టీపీల సందర్శన**

రాజేంద్రనగర్,మే29(ప్రభాత ఉదయం) ఎస్టీపీల పనుల్లో వేగంపెంచి తుదిదశలో ఉన్న వాటిని ప్రారంభానికి సిద్ధం చేయాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు.గురువారం ఆయన ఈడీ మాయాంక్ మిట్టల్‌తో కలిసి అంబర్‌పేట్,అత్తాపూర్ ఎస్టీపీలను సందర్శించారు.తొలుత అంబర్‌పేట్ ఎస్టీపీకి వెళ్లిన ఆయన అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు.చిన్న చిన్న సివిల్ వర్క్‌లు,గార్డెనింగ్,పెయింటింగ్,అంతర్గత రోడ్ల నిర్మాణంలాంటి పనుల్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి ఎస్టీపీని ప్రారంభానికి సిద్ధం చేయాలని పేర్కొన్నారు.అలాగే సుందరీకరణ పనులను చేపట్టి ఎస్టీపీ ప్రాంగణంలో చెత్తాచెదారం తొలగించి నేలని చదును చేయాలని సూచించారు.అనంతరం అత్తాపూర్ ఎస్టీపీని సైతం సందర్శించారు.పనుల పురోగతిని పరిశీలించిన ఎండీ మిగిలిపోయిన పనుల్ని సాధ్యమైనంత తొందరగా పూర్తిచేసి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ టీవీ శ్రీధర్,సీజీఎం సుజాత,ఎస్టీపీ ప్రాజెక్టు అధికారులు,నిర్మాణ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజం

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 29 (ప్రభాత ఉదయం)ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని, ఉద్యోగ ధర్మాన్ని నిజాయితీగా నిర్వర్తించినప్పుడే శేష జీవితంలో అది ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పదవీ విరమణ పొందుతున్న ముఖ్య ప్రణాళిక అధికారి ( సి పి ఓ )లక్ష్మణ్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని సరోజలకు జిల్లా యంత్రాంగం తరపున పదవీ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ, ఉద్యోగ బాధ్యతలలో భాగంగా మన సర్వీసులో నిబద్ధతతో పనిచేసి, ఉన్నతాధికారుల మన్ననలు పొందడం పదవీ విరమణ సమయంలో ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని అన్నారు. 35 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా వివిధ హెూదాలలో ఉత్తమ సేవలు అందించడం జరిగిందని, వీరిని ఆదర్శంగా తీసుకొని వచ్చే జనరేషన్ అధికారులకు మీ సూచనలు సలహాలు ఎంతో అవసరం అని అన్నారు. పదవి విరమణ పొందినప్పటికిని సిపిఓ గారి సేవలను రాబోవు రోజులలో నిర్వహించే సెన్సెస్ పనులకు ఉపయోగించుకుంటామని అన్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని, అదేవిధంగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆసక్తి ఉన్న సామాజిక కార్యక్రమాలలో ముందుకు సాగాలని కలెక్టర్ తెలిపారు. పదవి విరమణ సందర్భంగా వీరిని జిల్లా కలెక్టర్ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.



## తెరుచుకున్న జూరాల గేట్లు

**జూరాల 10 గేట్లు ఎత్తివేత**

**చరిత్రలో మొదటిసారి ఎండకాలంలోనే గేట్లు తెరిచిన వైనం**

గద్వాల ప్రతినిధి, మే29(ప్రభాత ఉదయం) ఎగువ కురుస్తున్న భారీ వర్షాలకు జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న ఇన్ ఫ్లో ను దృష్టిలో పెట్టుకొని జూరాల ప్రాజెక్టు అధికారులు గురువారం సాయంత్రం కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి 10 గేట్లు తెరిచి 82,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రుతుపవనాల ప్రభావంతో జూరాల ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలోను భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో కృష్ణా నదికి వరద ఉధృతి క్రమంగా పెరిగుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా భీమ ఉప నదులకు వరద ఉధృతి పెరగడంతో.. వరద నీరంతా వచ్చి కృష్ణా నదిలో కలుస్తున్నది. ప్రస్తుతం 66వేల క్యూసెక్కుల వరద వస్తుండగా.. శుక్రవారం ఉదయం వరకు లక్ష క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే ముందస్తుగా జలాశయం నుంచి నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. జూరాల ఇన్ఫ్లో 40,000 క్యూసెక్కులుగా ఉండగా, ఔట్ఫ్లో 82,000 క్యూసెక్కులుగా కొనసాగుతుంది. జూరాల ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 7.389 టీఎంసీలు నిల్వ చేస్తూ వరద ప్రవాహాన్ని నియంత్రిస్తున్నారు. జూరాల పూర్తి స్థాయి నీటి మట్టం: 318.516 మీటర్లు కాగా ప్రస్తుత నీటి మట్టం: 317.360 మీటర్లు ఉంది. జూరాల ప్రాజెక్టు పై ఆదారపడి ఉన్న నెట్టెంపాడు ఎత్తిపోతలకు 1,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

### ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్ అసోసియేషన్ గుర్తింపు సంఘం ఎన్నికల ఫలితాలు నేడే

బుద్వేల్, మే 29 (ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్ అసోసియేషన్ (టాసా) గుర్తింపు సంఘానికి జరిగిన ఎన్నికల ఫలితాలు ఈనెల 30న వెలువడనున్నాయి. ఉదయం 10 గంటల అనంతరం ఓట్ల లెక్కింపు నిర్వహించి టాసా ఎన్నికలలో ఎవరు గెలిచారో ప్రకటిస్తారు. అందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. డాక్టర్ రాజేశ్వర్ నాయక్, డాక్టర్ రజినీకాంత్, డాక్టర్ పవన్ చంద్రా రెడ్డి ప్యానెల్ లు ఈ ఎన్నికల్లో పోటీ పడుతున్నాయి. అదృష్టం ఎవరిని వరించనుందో మరి.



## హోంబలే ఫిలిమ్స్‌తో హృతిక్ రోషన్ జోడీ

**అధికారికంగా ప్రకటించిన చిత్ర నిర్మాణ సంస్థ**




కేజీఎఫ్, కాంతార, సలార్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాలతో పాన్ ఇండియా స్థాయిలో అగ్ర నిర్మాణ సంస్థగా ఎదిగిన హోంబాలే ఫిలిమ్స్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్‌తో కలిసి ఓ భారీ ప్రాజెక్ట్‌ను ప్రకటించింది. ఈ మేరకు అధికారిక ప్రకటన వెలువడింది. ఈ కలయికపై సినీ వర్గాలతో పాటు– ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. హోంబాలే ఫిలిమ్స్ తమ సోషల్ మీడియా ఖాతాలో ఈ విషయాన్ని వెల్లడిస్తూ, హృతిక్ రోషన్‌కు ఘనంగా స్వాగతం పలికింది. అతడిని గ్రీక్ గాడ్ అని పిలుస్తారు. అతను హృదయాలను పరిపాలించాడు, పరిమితులను బద్దలు కొట్టాడు. నిజంగానే ఆయన ఒక అద్భుతం! హృతిక్ రోషన్‌ను హోంబాలే కుటుంబానికి స్వాగతించడానికి మేము గర్విస్తున్నాము. ఏళ్లుగా నిర్మాణంలో ఉన్న ఈ కలయిక, ధైర్యం, గొప్పదనం, కీర్తి కథను విప్పబోతోంది. ఇంటెన్సిటీ ఊహలను కలిసే చోట, బిగ్ బ్యాంగ్ ప్రారంభమవుతుందని ఆసక్తికరమైన క్యాప్షన్‌ను పోస్ట్ చేసింది. హృతిక్ రోషన్ కూడా ఈ భాగస్వామ్యం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. హోంబాలే ఫిలిమ్స్ ఎల్లప్పుడూ ప్రత్యేకమైన కథలకు నిలయమని, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమా అనుభవాన్ని అందించడానికి తాను ఎదురుచూస్తున్నానని తెలిపారు. ప్రస్తుతానికి, ఈ ప్రాజెక్ట్ గురించి పూర్తి వివరాలు వెల్లడి కాలేదు. దర్శకుడు, ఇతర నటీ–నటు–లు, సాంకేతిక నిపుణుల వివరాలను నిర్మాణ సంస్థ ఇంకా ప్రకటించలేదు. అయితే, ఈ చిత్రం పాన్ ఇండియా సినిమాగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో విడుదల కానుంది. హృతిక్ రోషన్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ తో కలిసి 'వార్ 2' సినిమాలో నటిస్తున్నారు. మరోవైపు, హోంబాలే ఫిలిమ్స్ కూడా 'కాంతార: చాప్టర్ 1', ఎన్టీఆర్–ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న 'డ్రాగన్' వంటి ప్రతిష్టాత్మక చిత్రాలతో బిజీగా ఉంది. ఈ కొత్త ప్రాజెక్ట్ భారతీయ సినిమా పరిశ్రమలో కొత్త సంచలనం సృష్టించడం ఖాయమని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## రామాయణం యాక్షన్ సీన్స్

**హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్ గై నోరిస్ ఎంటర్**

భారతీయ సినీ ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఇతిహాసిక చిత్రం 'రామాయణం' . ప్రముఖ నటుడు, నిర్మాత రాకింగ్ స్టార్ యశ్ ఈ భారీ ప్రాజెక్టులో రావణుని పాత్రలో కనిపించబోతుండగా, రాముడిగా రణబీర్ సింగ్, సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. ఈ సినిమా కోసం హాలీవుడ్‌కు చెందిన ప్రఖ్యాత స్టంట్ డైరెక్టర్ గై నోరిస్ యాక్షన్ సీన్స్ చిత్రీకరిస్తున్నారు. గై నోరిస్ గతంలో 'మాడ్ మ్యాక్స్: ఫ్యూరీ రోడ్', 'ది సుసైడ్ స్క్వాడ్' వంటి హాలీవుడ్ బ్లాక్‌బస్టర్ చిత్రాలకు స్టంట్ కొరియోగ్రఫీ చేశారు. ఇప్పుడు ఆయన 'రామాయణం' కోసం ప్రత్యేకంగా భారతదేశానికి వచ్చి యాక్షన్ సన్నివేశాల రూపకల్పనలో నిమగ్నమయ్యారు. ఈ చిత్రం, భారతీయ



పౌరాణిక గాథను ప్రపంచస్థాయిలో ఆవిష్కరించేందుకు రూపుదిద్దుకుంటోంది. యశ్ ఈ సినిమాలో నటుడిగా మాత్రమే కాకుండా సహనిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. చిత్రీకరణ మొదలైనప్పటి నుంచే యశ్ సృజనాత్మకంగా పూర్తిగా చొరవ చూపుతూ, ప్రతి అంశంలో భాగస్వామిగా మారారు. తాజాగా మేకర్స్ యాక్షన్ సన్నివేశాలకు సంబంధించిన చిత్రీకరణ ఫోటోలను విడుదల చేశారు. ఈ చిత్రాన్ని నితేష్ తివారీ డైరెక్ట్ చేస్తుండగా, నమిత్ మల్హోత్రాతో కలిసి యశ్ నిర్మిస్తున్నాడు. ఈ సినిమా మొదటి భాగం వచ్చే యేడాది దీపావళికి విడుదల కానుంది. రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేస్తారు.

## ఉత్తమ నటిగా నివేదా థామస్

**గద్దర్ అవార్డుల ప్రకటన**

గద్దర్ అవార్డుల విభాగంలో ఉత్తమ చిత్రంగా కల్కి, ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ నటిగా నివేదా థామస్, ఉత్తమగాయనిగా శ్రేయా ఘోషల్ ఎంపికలయ్యారు. తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ప్రకటించింది. ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజుతో కలిసి జ్యూరీ ఛైర్‌పర్సన్ జయసుధ మీడియా సమావేశంలో 2024కు సంబంధించిన అవార్డులను ప్రకటించారు. మొత్తం 1248 నామినేషన్లను పరిశీలించిన కమిటీ–.. విజేతలను ఎంపిక చేసింది. తెలంగాణ యుద్ధ నౌక, దివంగత ఉద్యమ నేత గద్దర్ పేరు మీద.. సినీ రంగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ఈ అవార్డులు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. గతంలో ఉన్న నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా తొలిసారి గద్దర్ అవార్డులు అందజేయనున్నారు. ఉత్తమ నటుడిగా అల్లుఅర్జున్, ఉత్తమ చిత్రంగా కల్కి సినిమాను కమిటీ ఎంపిక చేసింది. ప్రముఖ నటి జయసుధ నేతృత్వంలో సినీ అవార్డుల జూరి ఏర్పాటు– అయ్యింది. ఈ క్రమంలో గురువారం ఉదయం గద్దర్ తెలంగాణ సినిమా అవార్డుల వివరాలను అవార్డుల కమిటీ– చైర్మన్ జయసుధ ప్రకటించారు. దాదాపు 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం అవార్డులను ఇవ్వబోతోందని ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు అన్నారు. ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలు లేకుండా పారదర్శకంగా అవార్డులను ఎంపిక చేశామని జయసుధ చెప్పారు. అవార్డులు తమకు బూస్ట్ ఇస్తాయని.. ప్రభుత్వం తమకు ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , భట్టి విక్రమార్క , కోమటిరెడ్డి , దిల్ రాజుకు ధన్యవాదాలు తెలియజేశారు. 14 ఏళ్ల అనంతరం అవార్డులు ఇవ్వటం సంతోషమన్నారు. బెస్ట్ ఆఫ్ బెస్ట్ కే అవార్డులు వస్తున్నాయని అన్నారు. జూన్ 14న హైటెక్స్‌లో అవార్డుల ప్రదానం జరుగుతుందన్నారు.

## పవన్ తపన...

**ఏకబిగిన నాలుగు గంటలు డబ్బింగ్**

అగ్ర కథానాయకుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన సినిమాల వేగాన్ని పెంచారు. ఇప్పటికే 'హరిహర వీరమల్లు' షూటింగ్ పూర్తి కాగా, ఇందుకు సంబంధించిన డబ్బింగ్‌ను కూడా పూర్తి చేశారు. ఇందుకోసం నాలుగు గంటలు ఏకబిగిన డబ్బింగ్ చెప్పేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం అప్‌డేట్‌ను పంచుకుంది. హరి హర వీరమల్లు' డబ్బింగ్‌ను అన్‌స్టాపబుల్ ఫోకస్, ఫైర్‌తో పవన్‌కల్యాణ్ పూర్తి చేశారు. ఆయనకున్న బిజీ షెడ్యూల్ కారణంగా రాత్రి 10 గంటలకు డబ్బింగ్ మొదలవగా ఏకధాటిగా నాలుగు గంటల్లో పూర్తి చేశారు. పవర్ తుపానుకు సిద్ధంగా ఉండండి. జూన్ 12న మీ ఉత్తేజం ఉరకలేస్తుంది' అని చిత్రబృందం పేర్కొంది. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ మూవీలో పవన్‌కల్యాణ్ పోరాట యోధుడిగా కనిపించనున్నారు. నిధి అగర్వాల్ కథానాయిక. కొన్నేళ్లుగా వాయిదా పడుతూ వచ్చిన ఈ చిత్రం ఎట్టకేలకు పూర్తయింది. క్రిష్, జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించిన ఈ మూవీలో బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. తొలి భాగం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1– స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది.



## హరి హర వీర మల్లు.. ఐదేళ్ల ప్రయాణం

మన సంస్కృతి సంప్రదాయాలకి అద్దం పడుతూ... సనాతన ధర్మం గొప్పతనాన్ని వీర మల్లు పాత్ర చాటుతుందని చెప్పారు దర్శకుడు జ్యోతికృష్ణ. ఆయన క్రిష్ జాగర్లమూడితో కలిసి తెరకెక్కించిన చిత్రం 'హరి హర వీర మల్లు'. పవన్ కల్యాణ్‌కథానాయకుడు. నిధి అగర్వాల్ కథానాయిక. బాబీ దేవోల్ ముఖ్య భూమిక పోషించారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు నిర్మించారు. ఎ.ఎం.రత్నం సమర్పకులు. జూన్ 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా ఈ చిత్రంలోని 'తార తార...' అంటూ సాగే పాటని బుధవారం చెన్నైలో విడుదల చేశారు. ప్రముఖ సంగీత దర్శకులు ఎం.ఎం.కీరవాణి స్వరపరిచిన ఈ గీతానికి శ్రీహర్ష సాహిత్యం అందించగా, లిప్సిక భాష్యం, ఆదిత్య అయ్యంగార్ ఆలపించారు. పాట విడుదల అనంతరం దర్శకుడు జ్యోతికృష్ణ మాట్లాడుతూ "మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే కథ ఇది. అంతర్జాతీయ స్థాయి గ్రాఫిక్స్ కంపెనీలు ఈ సినిమా కోసం పనిచేశాయి. పవన్‌కల్యాణ్ కేవలం నటుడు మాత్రమే కాదు, ఆయనకి ఎన్నో విభాగాల్లో పట్టుంది. ఆరోగ్యం బాగోలేనప్పుడు కూడా ఈ సినిమా కోసం పనిచేశార"న్నారు. సంగీత దర్శకుడు కీరవాణి మాట్లాడుతూ "పవన్ కల్యాణ్ సినిమా అంటే సంగీతంలోనూ పవర్ కనిపించాలి. అందరూ ఎంతో ప్రేమతో చేసిన ఈ చిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నా" అన్నారు. ఎ.ఎం.రత్నం మాట్లాడుతూ 'ఐదేళ్లు ఎంతో కష్టపడి ఈ సినిమాని రూపొందించాం. సంగీత దర్శకుడు కీరవాణి, కళా దర్శకుడు తోట తరణి... ఇలా పలువురు ప్రముఖులు ఈ సినిమాకి పనిచేశారు. ఈ సినిమాతో ఐదేళ్లు ప్రయాణం చేసిన నిధి అగర్వాల్‌కి కృతజ్ఞతలు' అన్నారు. ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖులు కె.ఎస్.రవికుమార్, నాజర్, సత్యరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ వేదికపై నిధి డ్యాన్స్ చేసి అలరించింది.



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608